RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 31 శనివారం సంపుటి : 28 సంచిక : 208



2లో

# రాచర్ల లో ఏ సి బి దాడులు

- ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఎలక్ట్రికల్ లైన్ మ్యాన్

# ప్రతీ ఒక్కరూ చెట్లను నాటాలి

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 30):ప్రతీ ఒక్కరూ చెట్లను నాటాలని, పర్యావరణ సంరక్షణ మన అందరి బాధ్యత అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మండలం కృష్ణంశెట్టి పల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, అటవీ శాఖ అధికారులు,

2లో

# మరో సారి అదే దుస్థితి..!

- కోరం లేక కౌన్సిల్ సమావేశం మరోసారి వాయిదా



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు30): మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మరోసారి వాయిదా పడింది.కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు

2లో

# మంచి ఆశయాలు లక్ష్యాలు నవ్య ప్రపంచాన్ని సృష్టిస్తాయి

- ఎమ్మెల్యే కందుల





అగ్ని న్యూస్,పొదిలి (ఆగస్టు 30): పట్టణంలోని వీరిశెట్టి జూనియర్ కళాశాల స్వాగత వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కాపురం నియోజకవర్గం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ గొప్ప వ్యక్తులు ఆశయాల కొరకు జీవిస్తారని... దుర్భలులు ఆశల కోసం జీవిస్తారన్నారు.విద్యార్థులు మంచి ఆశయం,మంచి లక్ష్యం కోసం గమ్యం ఏర్పరచుకొని నిరంతరం శ్రమిస్తే విజయం తప్పకుండా సాధించ వచ్చునన్నారు.మంచి ఆశయాలు, మంచి లక్ష్యాలు నవ్య ప్రపంచాన్ని సృష్టించ గలవన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన మార్కాపురం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ప్రసంగిస్తూ విద్యార్థులు కృషి పట్టుదలతో కష్టపడి చదివి విజయం సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, కుటుంబానికి, చదువుకున్న విద్యా సంస్థకు మంచి పేరు తేవాలన్నారు. చదువుతో పాటు క్రీడా సాంస్కృతిక రంగంలో కూడా రాణించాలన్నారు.

పొదిలి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జీవన్ రెడ్డి ప్రసంగిస్తూ... విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం ముఖ్యమని, సంస్కారం లేని చదువు చుక్కాని - దిక్సూచి లేని నావ వంటిదన్నారు.

2లో

# గుండ్లకమ్మ స్టాప్ లాక్ ను పరిశీలించిన ఎరిక్షన్ బాబు

- త్వరలోనే సాగర్ కాలువ 101వ మైలు ఎస్కేప్ ఛానల్ గేటుకు మరమ్మతులు



అగ్ని న్యూస్,త్రిపురాంతకం (ఆగస్టు30): మండలంలోని విశ్వనాథపురం గ్రామంలోని సాగర్ కాలువ 101 గుండ్లకమ్మ ఏస్కెప్ ఛానల్ వద్ద ఉన్న గేటు తుప్పు పట్టి విరిగిపోయేందుకు సిద్ధంగా ఉందన్న విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్

2లో

## రాచర్ల లో ఏ సి బి దాడులు

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,రాచర్ల(ఆగస్టు30): మండలంలోని అనుములవీడు గ్రామ ఎలక్ట్రికల్ లైన్ మ్యాన్ గా విధులు నిర్వర్తిస్తున్న వి.సి.హెచ్. రామలింగయ్య రూ. 20 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఒంగోలు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.రాచర్ల మండలం అనుముల వీడు గ్రామంలో ఎలక్ట్రికల్ లైన్‌మాన్ గా రామలింగయ్య పని చేస్తున్నారు. అనుములవీడు గ్రామానికి చెందిన వాకా కిరణ్ పొలంలో ట్రాన్స్ ఫార్మర్ బిగించడానికి, అతని నుండి రూ. 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఒంగోలు ఎసిబి డిఎస్పి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అతని వద్ద నుండి రూ. 20 వేల రూపాయలులంచం డబ్బులు రికవరీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ వి. శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ శేషు, ఎస్ఐ లు జే.బీ.ఎన్. ప్రసాద్, షేక్.మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ చెట్లను నాటాలి

**మొదటి పేజి తరువాయి**

పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల ప్రాంగణంలో స్థానిక నాయకులు అటవీ శాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. చెట్లను నాటడం, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలో పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో రాష్ట్రంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా అటవీశాఖ సహకారంతో గిద్దలూరు నియోజక వర్గం లోనిప్రతి గ్రామంలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతీ ఒక్కరూ చెట్లు నాటడంతో పాటు వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని, గ్రామాలతో పాటు గిద్దలూరు పట్టణంలో కూడా అధిక సంఖ్యలో చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి,డి.ఎఫ్.ఓ వై.వి నరసింహారావు, సబ్ డి.ఎఫ్.ఓ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఎలిజబెత్, ఎంఈవోలు జింకా వెంకటేశ్వర్లు,కావడి వెంకటేశ్వర్లు, పాఠశాల హెడ్మాస్టర్ మంజురేఖ, స్కూల్ కమిటీ చైర్మన్ కమ్మగొని వెంకట సుబ్బయ్య, మాజీ సర్పంచ్ దప్పిలివిజయ భాస్కర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, భూపాల్ రెడ్డి, పగడాల శ్రీను, చల్లా ఏడుకొండలు, మండల నాయకులు, సర్పంచులు,ప్రజాప్రతినిధులు, అటవీశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గోన్నారు.

## మంచి ఆశయాలు
## లక్ష్యాలు నవ్య ప్రపంచాన్ని సృష్టిస్తాయి

**మొదటి పేజి తరువాయి**

విద్యార్థులకు వినయ విధేయతలు ముఖ్యమని, జన్మనిచ్చిన తల్లి దండ్రులను, విద్య చదువు నేర్పిన గురువులను, ఉపాధ్యాయులను, ప్రాచార్యులను, గౌరవించి, పూజింపవలేనని మనుస్మృతిలో కూడా ఉన్నట్లు వివరించారు. విద్యాసంస్థలు అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి, మద్దుల శ్రీనివాసులు ప్రసంగిస్తూ మొగ్గ ఏవిధంగా పుష్పంగా వికసించి తమ పరిమళాన్ని, సుగంధాన్ని వెద జల్లుతుందో... అదేవిధంగా విద్యార్థులు తమలో ఉన్న పవిత్రత,మంచి తనంతో పాటు, సద్గుణాలను అభి వ్యక్తీకరించు కోవాలన్నారు. బంగారంలో ప్రతి తీగకు విలువల ఉన్నట్లే... అలాగే జీవితంలో ప్రతి క్షణానికి విలువ ఉంటుందన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయం వృధా చేయరాదన్నారు. సభానంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని, జనసేన పార్టీ ఇంచార్జి ఇమ్మడి కాశీనాధ్ ని కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గుండ్లకమ్మ స్టాప్ లాక్ ను పరిశీలించిన ఎరిక్షన్ బాబు

**మొదటి పేజి తరువాయి**

గూడూరి ఎరిక్షన్ బాబు స్టాప్ లాక్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా గేటు పరిస్థితిపై నీటి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.తక్షణమే మరమ్మతులు చేపట్టేలా అధికారులను కోరారు. దీంతో రేపు మరమ్మతు పనులు చేపడతామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో నీటి శాఖ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మరో సారి అదే దుస్థితి..!

**మొదటి పేజి తరువాయి**

మున్సిపల్ చైర్మన్ బాల మురళీ కృష్ణ ప్రకటించారు.వైకాపా కౌన్సిలర్లు 30 మంది ఉండగా కేవలం ముగ్గురు మాత్రమే హాజరు కావడం గమనార్హం.గత కొద్ది రోజులుగా చైర్మన్ పీఠంపై వైకాపాలో వివాదం కొనసాగుతోంది.దీంతో కావాలనే కౌన్సిల్ సమావేశానికి వైకాపా కౌన్సిలర్లు గైర్హాజరవుతున్నారని వినికిడి.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



అగ్ని న్యూస్,కొమరోలు (ఆగస్టు 30):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిచెర్ల మోటు లో శుక్రవారం స్థానిక అటవీ అధికారులు డి ఆర్ ఓ ఆనందరావు, ఎఫ్ డీ ఓ మౌలాలి ల సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు విరివిగా చెట్లు పెంచాలని, ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు, సర్పంచ్ బొమ్మని రంగమ్మ, ఎస్ ఎం సి చైర్మన్ బొమ్మని శ్రీనివాసులు నాయుడు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం





**- చింతల ఎంపిటిసి భూమని ఆవులయ్య**

అగ్ని న్యూస్, దోర్నాల (ఆగస్టు 30): గిరిజన సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం చాలా సంతోషదాయకం అని చింతల ఎంపిటిసి భూమని ఆవులయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చింతల పంచాయితీ తుమ్మలబయలు గ్రామంలో గ్రామ రెవిన్యూ అధికారి డి.వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిధిగా పాల్గొని అయన మాట్లాడుతూ అందరికి పి. వి.టి. జీ. గిరిజన సమూహాల జీవితాలను మెరుగుపర్చడానికి 11 కీలకమైన మౌలిక సదుపాయాలపై ఈ మిషన్ దృష్టి సారించిందని ప్రతి గిరిజన కుటుంబానికి అందేలా చూడాలని అయన కోరారు.గ్రామ రెవిన్యూ అధికారి వెంకటయ్య మాట్లాడుతూ ఇల్లు లేని గిరిజనులకు పక్కా ఇళ్ళు, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి, గ్రామ గ్రామానికి రహదారుల నిర్మాణం, ప్రతి ఇంటికి విద్యుత్,నాణ్యమైన విద్య, నైపుణ్య వికాసం, ఆరోగ్యం, పౌష్టికాహారం, జీవనోపాదులు, ప్రసార సాధనాల సౌకర్యాలను మెరుగుపర్చడం, ఉచిత రేషన్, వంటగ్యాస్, ఆయుష్మాన్ భారత్, గర్భిణీ స్రీలకు పోషకాహారం, ఆర్థిక సహాయం, బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం, పిల్లలకు వందశాతం టీకాలు వినియోగించుకునే విధంగా,టీ బి నిర్మూలన, ప్రధాన మంత్రి జన ధన యోజన, సుకన్య సమృద్ధి యోజన మొదలైన పథకాల గురించి వివరించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ టీ ఏ వెంకటేశ్వర్లు, గూడెం గిరిజనులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పశువైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్ ను సన్మానించిన బీజేపీ నాయకులు



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు30): ఈ నెల 7 వ తేదీన హనుమాన్ జంక్షన్ నుంచి హిందూపురం కు అక్రమంగా గోవుల ను తరలిస్తున్న కంటైనర్ ను గిద్దలూరు పట్టణము లో అడ్డుకొని పోలీస్ డిపార్ట్మెంట్ కు అప్పజెప్పడం జరిగింది. గోవులు రవాణా లో కొన్ని గాయాల అయినవి. వాటికి గత ఇరవై రోజులుగా వెటర్నరీ డాక్టర్ శ్రవణ్ ప్రత్యేకంగా వైద్యము అందించారు. వారి సేవలకు గుర్తింపుగా రూరల్ అధ్యక్షులు కె తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంజీవ రావు పేట వెటర్నరీ హాస్పిటల్ నందు శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమం లో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,జిల్లా ఒబిసి కార్య వర్గ సభ్యులు వీర చక్రం, పట్టణ ఉపాధ్యక్షులు ఏం వి రమణ, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,రమేష్,సురేష్ పాల్గొన్నారు.

## కే జి బి వి లో వనం మనం కార్యక్రమం



అగ్ని న్యూస్,కొమరోలు (ఆగస్టు 30): మండలం లోని రాజుపాలెం గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం వనం మనం కార్యక్రమం నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగానిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కొమరోలు ఎంపీడీవో నరసయ్యఏపీవో మహాలక్ష్మి, ఎన్ ఆర్ ఈ జి యస్ సిబ్బంది, రాజుపాలెం సచివాలయ సిబ్బంది, ఎస్ఎంసి చైర్మన్, పాఠశాల ప్రిన్సిపల్ రోజ్ సులోచన లు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## రైతులకు నాణ్యమైన మొక్కలు అందించడమే లక్ష్యంగా నర్సరీలు పనిచేయాలి



అగ్ని న్యూస్,కొమరోలు (ఆగస్టు 30):మండలం లోని తాటిచెర్ల మోటు వద్ద వున్న నర్సరీ లను ఉద్యానశాఖ అధికారి విష్ణుప్రియ శుక్రవారం తనిఖీ చేశారు. నర్సరీ లకు లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. చీడ పురుగులు,తెగుళ్ల యాజమాన్యం చేసి నాణ్యమైన మొక్కలను రైతులకు అందించడమే నర్సరీల చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. కొత్తగా లైసెన్సు కోసం దరఖాస్తు చేసిన నర్సరీ లను తనిఖీ చేసి వాటిలో పెంచుతున్న నారు నాణ్యతను ఆమె పరిశీలించారు. నర్సరీలు రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిష్టర్ లను సక్రమంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు మొక్కల ఎదుగుదల ను బట్టి ఎరువుల అందించాలని, చీడ పురుగులు నివారణ కోసం తగిన చర్యలు తీసుకోవాలి అని తెలిపారు.మొక్కలను అమ్మినప్పుడు రైతులకు రసీదులను అందించాలని తెలియజేశారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో మాతృభాషా బోధకులకు ఘన సత్కారము



అగ్ని న్యూస్, గిద్దలూరు(ఆగస్టు30): గిద్దలూరులో రాత్రి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ సంయుక్త సహకారముతో బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఆధ్వర్యంలో డాక్టర్ జె వి నారాయణ ఫంక్షన్ హాల్ నందు గిడుగు రామ్మూర్తి జయంతి తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమ్యూనిటీ హెల్త్ అధికారి షేక్ హబీబ్ ఖాన్, జాతీయ క్రీడాకారుడు టీచర్ శివ ఎం ఆర్ పి వెంకటేశ్వర్లు, చిన్ని సేవా సంస్థ వ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్, బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు పాల్గొని మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా రాచర్ల, గిద్దలూరు, కొమరోలు మూడు మండలాల ప్రభుత్వ ప్రైవేటు తెలుగు బాషా పండితులను ఘనంగా సత్కరించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా వారు మాట్లాడుతూ గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చిన నిత్య వ్యవహారికంలోని భాషలో తెలియచెప్పిన మహనీయుడు ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవహారిక భాషోద్యమానికి మూల పురుషుడు బహుభాషా శాస్త్రవేత్త చరిత్రకారుడు సంఘసంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి పంతులు అని ఆయన పోటో కు పూలమాలతో ఘన నివాళులర్పించారు. ఆయన పుట్టినరోజును ఆగస్టు 29 న తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటారన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో కూడా తెలుగులోనే దరఖాస్తులు ఉండాలన్నారు.తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని తెలుగు భాషకు వన్నెతెచ్చిన గిడుగు రామమూర్తి పంతులు అన్నారు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువేనని తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని, బయటివారు తెలుగు భాష కోసం తాపత్రయ పడుతుంటే మనవారు పరాయి భాష కోసం తాపత్రయ పడుతున్నారన్నారు. పాఠశాలలో తెలుగు మాట్లాడడం, రాయడం అలవాటు చేయాలని తెలుగు ఉపాధ్యాయులను కోరారు. తెలుగు భాషలోని పద్యాలు కవితలు కవిత్వాలు కవ్వించి నవ్వించే విధంగాఉంటాయన్నారు. తల్లి లాంటి తెలుగు భాష కు ప్రాచీన హోదా దక్కిందని అది ఒక తెలుగుకే సాధ్యమైందన్నారు. దేశ భాషలందు తెలుగు భాష లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల తెలుగు పండితులకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫోటో శాలువాతో ఘనంగా సన్మాణించారు. తెలుగు భాషా పండితులు మాట్లాడుతూ ఒకే ప్లాట్ ఫారం మీద మూడు మండలాల తెలుగు పండితులను సత్కరించినందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ బి యస్ నారాయణ రెడ్డి సంఘసేవకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ముళ్లపాడు హైస్కూల్ విద్యార్థిని చిన్నారి హరిని కూచిపూడినాట్యం వేసి అలరించారు. పాండురంగడు చిత్రంలోని మాతృదేవోభవ పాటకు ముళ్లపాడు హై స్కూల్ విద్యార్థి వెంకటేశ్వర్లు బాలకృష్ణ పాత్ర వేసి అందరి కళ్ళల్లో నీళ్లు తెప్పించారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, కొమరోలు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానంపై అవగాహన కార్యక్రమం



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు30): పట్టణంలోని రాజు పారామెడికల్ కళాశాలలో 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంటి వైద్య నిపుణులు డాక్టర్.జి.కె.మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదాన అవగాహన కార్యక్రమం ప్రతి సంవత్సరము ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు 15 రోజులపాటు నిర్వహిస్తామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో దాదాపు 15% మంది అంధత్వంతో బాధ పడుతున్నారు. వీరిలో దాదాపు 2 మిలియన్ల వరకు కార్నియల్ బ్లైండ్నెస్ అనగా నల్లగుడ్డు అంధత్వముతో బాధ పడుతున్నారు. వీరిలో ముఖ్యంగా 8 లక్షల మంది చిన్నారులు కార్నియల్ అంధత్వంతో ఇబ్బంది పడుతున్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ ప్రధాన కర్తవ్యంగా భావించి మరణాంతరము తమ నేత్రాలను దానం చేసినచో నల్లగుడ్డు అందత్వంతో బాధపడుతున్న వారికి తిరిగి మరల కంటిచూపును ప్రసాదించ వచ్చునని తెలిపారు.

## మొక్కలు నాటిన మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్టు 30): మండలంలోని కాశికుంట తండా పంచాయతీ మెట్టబోడుతండా గ్రామం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. గ్రామ నాయకులు, అటవీ శాఖ అధికారులు పాఠశాల ఎన్ సి సి విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా నాయకులు, అటవీ శాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. చెట్లను నాటటం,వాటిని సంరక్షించే బాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ నీలకంఠెశ్వర రావు,రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ మంత్రు నాయక్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, పాలడుగు వెంకట కోటయ్య మరియు అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్ సి సి సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



### - మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 30): మండలంలోని కృష్ణంశెట్టి పల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గోన్నారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన అనంతరం పాఠశాలలోని విద్యార్థులను కలిసి పాఠశాలలో సదుపాయాలు, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఎలక్ట్రికల్ సప్లై లైన్ ఉండటం వలన విద్యార్థులకు ఇబ్బంది కరంగా మారిందని పాఠశాల సిబ్బందికి తెలియచేయగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యేఅక్కడ ఉన్నటువంటి ఎలక్ట్రికల్ సప్లై లైన్ ను పాఠశాల ప్రాంగణం బయటకు మార్చాలని సంబంధిత ఎలక్ట్రికల్ ఏఈ ని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డీస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసిభోజనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండాచూడాలని నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల అభివృద్ధికి ఎటువంటి సహకారం అవసరమైన తన దృష్టికి తీసుకొని రావాలని, తాను ఏ క్షణమైనా పాఠశాలలను సందర్శించ వచ్చునని ప్రతీ పాఠశాలలో నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం అందించాలని, పాఠశాలల్లో విద్యార్థులకు ఏ సమస్య ఉన్న తనకు ఫోన్ ద్వారా తెలియచేయ వచ్చునన్నారు.

## సిఎం, డిప్యూటీ సిఎం ల చిత్ర పటాల బహుకరణ



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 30): నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపూర్ పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొప్పుల శ్రీనివాసులు,16 బ్లాక్ ఇంచార్జ ధనంకుల హరిబాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలను 10 సచివాలయంలో బహుకరించారు. ఈ కార్యక్రమంలో 10 వ సచివాలయం స్టాప్ అడ్మిన్ మహాలక్ష్మి, ఎడ్యుకేషన్ సెక్రటరీ టి రమేష్,ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీ జయ కమల,ప్లానింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్,విఆర్ఓ ఐ నారాయణ 16 బ్లాక్ టిడిపి,జనసేన కార్యకర్తలు పాల్గొన్నవారు కార్యక్రమంలో పంట చిన సుబ్బారావు, కొమెరా ఏడుకొండలు, పోన్నతోట శ్రీనివాసచారి,చెవుల పోలరాజు, పంటా వెంకట సుబ్బయ్య, కొసన రత్నాకర్ 16 బ్లాక్ జనసేన ఇంచార్జ్ జెక్కి వెంకటేశ్వర్లు, చెన్నయ్య, కాయకాకుల బాలు, భగత్ సింగ్ కాలనీవాసులు ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ట్రెజరీ అధికారుల నిరంకుశ వైఖరిపై ఎన్ యం యు ఏ నిరసన




అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 30): శుక్రవారం ఉదయం 10 గంటలకు మార్కాపురం డిపోలోని గ్యారేజీ గేటు వద్ద రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నైట్ అవుట్ అలవెన్సులు, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు ,డి ఎ అరియర్స్ బిల్లులు, ఇంక్రిమెంట్ బిల్లులు, రిటైర్మెంట్ అలవెన్సులు, ఇలా ప్రతి విషయంలోనూ లంచాలు అడుగుతూ బిల్లులు  ఆపడం కావాలని ట్రెజరీ అధికారులు చేస్తున్న నిరంకుశ వైఖరికి  నిరసనగా గేటు మీటింగు  నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిపో ఎన్ యం యు ఏ. సెక్రటరీ కే.కాశయ్య అధ్యక్షతన, ప్రెసిడెంట్ శ్రీను ,రీజనల్ నాయకులు టి. మల్లికార్జున రావు , బి. నాగిరెడ్డి ,గ్యారేజీ సెక్రటరీ సత్యనారాయణరెడ్డి, డెలిగేటు మూర్తయ్య ,శివారెడ్డి, సలీము సుభాని హుస్సేను గ్యారేజీ టి. రవికుమార్,రామిరెడ్డి ,వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి ,ఆర్టీసీ సిబ్బంది  భారీ సంఖ్యలో  పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి నిర్లక్ష్య వైఖరిని ట్రెజరీ వారు ఇప్పటికైనా మానుకోకపోతే ఏపీ ఎస్ఆర్టీసీ వారు పెద్ద ఎత్తున  ఉద్యమిస్తారని తెలియజేసి, నిరసన తెలియజేశారు.

## సభ్యత్వ నమోదుపై బీజేపీ సమావేశం




అగ్ని న్యూస్,కొమరోలు (ఆగస్టు30): సెప్టెంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోదుపై జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి, కొమరోలు బిజెపి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, సభ్యత పరిశీలకుడు మారుతి ప్రసాద్. ఆధ్వర్యంలో  శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వంపై మాట్లాడారు. అధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వం ప్రజలు తీసుకునేలా కార్యకర్తలందరూ పనిచేయాలని తీర్మానించారు. కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి మండల అధ్యక్షుడు, వెంకటరామిరెడ్డి కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, శ్రీను,సందీప్,రామచంద్ర పాల్గొన్నారు.



## దరిమడుగు లో వన మహోత్సవం



అగ్ని న్యూస్, మార్కాపురం: 74వ వన మహోత్సవం సందర్భంగా మండలం లోని దరిమడుగు గ్రామం జడ్పీ పాఠశాల లో మొక్కలు నాటారు. దోర్నాల సబ్ డియఫ్ ఓ వేణు, మార్కాపురం ఎఫ్ఆర్ఓ వరప్రసాద్ లు మొక్కల ప్రాముఖ్యత వివరించారు. మండల టీడీపీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు నాగేశ్వరరావు, ప్రసాద్ రెడ్డి, నాగరాజు, రవికుమార్,సుబ్బారావు, సోమసుందర్,బాలకుమారి, ధనలక్ష్మి లతో పాటు పాఠశాల హెచ్ఎం తిరుపతి రెడ్డి,గ్రామానికి చెందిన జవ్వాజి మల్లికార్జున రెడ్డి, ఎంపీటీసీ పేతురు, అశోక్ రెడ్డి, గుమ్మ నాగార్జున,గుమ్మ గంగరాజు, మువ్వ ఏడు కొండలు పాల్గొన్నారు.



## తహసిల్దారు ను కలిసిన జనసేన నాయకులు

అగ్ని న్యూస్,కొమరోలు (ఆగస్టు 30): కొమరోలు ఎమ్మార్వో భాగ్యలక్ష్మి ని శుక్రవారం జనసేన ప్రకాశం జిల్లా సంయుక్త కార్యదర్శి గజ్జలకొండ నారాయణ, జనసేన పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కొమరోలు ఎమ్మార్వో గా భాగ్యలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. అందులో భాగంగా జనసేన పార్టీ నాయకులు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాల తో సన్మానించారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



అగ్ని న్యూస్, బేస్తవారిపేట(ఆగస్టు 30): మండలం లోని ఒందుట్ల గ్రామంలో శుక్రవారం విషాదం చోటుచేసుకుంది. నడిచి వెళ్తున్న రమేష్ అనే యువకుడు పొలంలో తెగిపడి ఉన్న విద్యుత్తీగను తాకి అక్కడికక్కడే మృతి చెందాడు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే రమేష్ మృతి చెందాడని రమేష్ కుటుంబ సభ్యులు విద్యుత్ శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసుకున్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





# తప్పిపోయిన బాలుడిని బంధువులకి అందజేసిన పోలీసులు

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు30): గిద్దలూరులో తప్పిపోయిన బాలుని చిరునామాను కనుగొని గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో కొంగల వీడు రోడ్డులో బ్రహ్మం గారి గుడి వద్ద ఉన్న వారి నివాసం ఉన్న బంధువుల నివాసం కు వెళ్లి కానిస్టేబుల్ ఆర్యన్ బంధువులకు అప్పగించారు. తమ బాలుడిని అప్పగించినందుకు తల్లిదండ్రులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్



అగ్ని న్యూస్, అర్ధవీడు (ఆగస్టు30): మండలంలో పాపినేనిపల్లి గ్రామంలో ప్రమాదకారంగా మారిన విద్యుత్ ట్రాన్సఫార్మర్, సిమెంట్ రోడ్డుమీద ఉన్న వర్షపు నీరు ఎర్త్ రావడం ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె లేకపోవడం విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని అని గ్రామస్తులు కోరుచున్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మార్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# త్రైత సిద్ధాంత సేవాసమితి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ముగింపు





అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 30) త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూజ్ఞాన వేదిక దొనకొండ కమిటీ ఆధ్వర్యంలో దరిమడుగు గ్రామం లో శ్రీ కృష్ణ భగవానుడు ఊరేగింపు కార్యక్రమం దిగ్విజయంగా శుక్రవారంతో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి.త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక దొనకొండ్ కమిటీ ఆధ్వర్యంన శ్రీ కృష్ణుడి ప్రతిమ ను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు ఆగస్టు 26 న సోమవారం నాడు మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామం లో పోలేరమ్మగుడి వద్ద వేదిక నిర్మించి,కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు నిర్వహించారు. భగవద్గీత శ్లోక పారాయణం చేసి 5 వరోజు శుక్రవారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం వేదిక నుండి మెయిన్ రోడ్, బ్రహ్మం గారి గుడి, బీసీ కాలనీ, వైఎస్ఆర్ విగ్రహం, తిరిగి వేదిక వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పుర వీధులలో అంగరంగవైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు బట్టగిరి వెంకటరెడ్డి,పాలి రెడ్డి సుబ్బారెడ్డి,జవాజి రామానుజన్ రెడ్డి,ముదిరెడ్డి కృష్ణారెడ్డి గ్రామ పెద్దలతో పాటు త్రైతసిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- దొనకొండ కమిటీ, అధ్యక్షులు, సభ్యులు టి.ఏడుకొండలు, ఏ.చెన్నకేశవులు , ఏ .కాశీ లక్ష్మి, టి.ఆదిలక్ష్మి , జి.సరస్వతి, జి.సుబ్బమ్మ , బి.సీతమ్మ , పి.సుబ్బారెడ్డి, పి.అనుష పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత



అగ్నిన్యూస్,పెద్దదోర్నాల(ఆగస్టు 30): ప్రభుత్వ గిరిజన ప్రాథమికోన్నత ఆశ్రమ పాఠశాల నందు అటవీ క్షేత్రాధికారి కొర్రపోలు వారి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహణ అటవీక్షేత్రాధికారి, కొర్రప్రోలు వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన ప్రాథమికోన్నత ఆశ్రమ పాఠశాల, పెద్దమంతనాల గూడెం నందు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఫ్ ఆర్ ఓ. ఏ ప్రసన్న జ్యోతి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియపరచి ప్రతి ఇల్లు, ప్రతి గ్రామం నందు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను తీసుకొని పచ్చదనం పెంపుదల వైపు అడుగులు వేయాలని ఆంధ్రప్రదేశ్ ను హరితాంధ్రప్రదేశ్ గా మార్చే దిశగా ప్రతి ఒక్కరూ కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలో కొబ్బరి, మామిడి,పనస, ఎర్రచందనం మొక్కలను నాటించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ ఏ.ప్రసన్న జ్యోతి డి వై ఆర్ ఓ ఆర్.శ్రీనివాసులు కొరపోలు గ్రామసర్పంచ్ , భూమని చిన్నవెంకటమ్మ , ఐటీడీఏ కోఆర్డినేటర్ మంతయ్య ఫారెస్ట్ బీట్ అధికారులు తానీష, చెన్నయ్య, సుధాకర్ , ప్రధానోపాధ్యాయులు, రవీంద్ర ఉపాధ్యాయులు హనుమయ్య, వెంకటేశం, వెంకటలక్ష్మి , ఈ టి డి ఏ ప్రెసిడెంట్ కే వెంకటేశం మరియు అటవీ సిబ్బందిపాల్గొన్నారు .

## పెద్దారవీడు మండలంలో అట్టహాసంగా

# వనం - మనం కార్యక్రమం



అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఆగస్టు 30): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పెద్దారవీడు మండల కేంద్రంలో పెద్దారవీడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వనం మనం కార్యక్రమంలో ఎంపిడిఓ రాజ్ కుమార్ , ఉపాధి హామీ ఏపీవో మంత్రు నాయక్ , టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని ప్రతిఒక్కరు మొక్కలు నాటడం అలవాటుచేసుకుని పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)